W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగు

2-12-2025

## సంక్షేమం కోసం 1.10 లక్షల కోట్లు ఖర్చు

- 5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్
- సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



# బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి ప్రేమ లేదు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ప్రేమ దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీకి లేదని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సాయంత్రం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాల యంలో నూతి సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరిం చిన సందర్భంగా జరిగిన సభలో ఆయన ప్రసంగించారు.

09 ఖమ్మం, మహా

## సంక్షేమంపై కోటి మహిళలకు సారే చీర పంపిణీ

తెలంగాణ రాష్ట్రంలో కేవలం సంక్షేమ పథకాల కోసమే ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం 1.10 లక్షల కోట్లు ఖర్చు చేసిందని డిప్యూటీ సీఎం ప్రకటించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదని, కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున ఖర్చు చేసి ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి సంవత్సరంలోనే రాష్ట్రవ్యాప్తంగా 22 వేల కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై రూ. 13,500 కోట్ల భారం పడుతున్నా, పేదల కోసం వెనకడుగు వేసేది లేదన్నారు. ఇందిరా క్రాంతి పథకం కింద మహిళలకు సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తామని చెబితే అసాధ్యమని హేళన చేసినవారు, మొదటి సంవత్సరంలోనే రూ. 26 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసి తాము అసాధ్యాన్ని సుసాధ్యం చేశామని తెలిపారు.



- డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివ
- దేశంలోనే తొలి పూర్తిస్థాయి భూవిజ్ఞాన శా విశ్వవిద్యాలయం
- కొత్తగూడెం వేదికగా నూతన శకం
- మైనింగ్ పరిశోధనలకు గ్లోబల్ హబ్

### ఒక ప్రాంతీయ ఆకాంక్ష, జాతీయ ప్రాధాన్యత

ఖనిజ సంపదకు, ముఖ్యంగా బొగ్గు గనులకు కేంద్రమైన కొత్తగూడెం ప్రాంతాన్ని ఈ వర్సిటీకి వేదికగా ఎంచుకోవడం వెనుక చారిత్రక అవసరం, వ్యూహాత్మక ఆలోచన దాగి ఉంది. బొగ్గు తవ్వకం, ఖనిజాల అన్వేషణ, మైనింగ్ ఇంజినీరింగ్ వంటి కీలక రంగాలకు సంబంధించిన నిపుణులను అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దడానికి కోల్ మైన్స్ పరిధిలో ఉన్న ప్రాంతమే అత్యంత అనుకూలమైన పరిశోధనా క్షేత్రంగా పరిగణించబడుతోంది. పాత మైనింగ్ ఇంజినీరింగ్ కాలేజీని భూ విజ్ఞాన శాస్త్రంలో పూర్తిస్థాయి నాలెడ్జ్ హబ్‌గా మార్చడం, తెలంగాణ ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం.

08

# తెలంగాణ విద్యా కిరీటంలో మరో మణిహారం

## సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నేడు ఆవిష్కరణ

తెలంగాణ రాష్ట్రం, దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ఉన్నత విద్యారంగంలో ఒక సువర్ణాధ్యాయాన్ని లిఖిస్తోంది. భారతీయ భూవిజ్ఞాన శాస్త్ర అధ్యయనాల భవితవ్యాన్ని మార్చనున్న మొట్టమొదటి పూర్తిస్థాయి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రారంభం కాబోతున్నది.

## సమన్వయంతో పనిచేయండి

### డీసీసీ అధ్యక్షుడికి మంత్రి పొంగులేటి పిలుపు



జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నూతి సత్యనా రాయణ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం సంజీవ్ రెడ్డి భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రమాణ స్వీకార కార్యక్రమం లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

07



## ఎన్నికల కోడ్ ఉండగా సీఎం ఎట్లా పర్యటిస్తారు

### మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు హాట్ కామెంట్స్

పినపాక, మహా: రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉండగా జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలా పర్యటిస్తాడు అని సోషల్ మీడియా వేదిక గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు హాట్ కామెంట్స్ చేశారు. ముఖ్యమంత్రి పర్యటనపై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తానన్నారు. ఎన్నికల కోడ్ ఉండగా ప్రభుత్వ సొమ్ముతో పర్యటన దుర్మార్గమన్నారు. ఎన్నికలు వస్తే మంత్రులకు, ముఖ్యమంత్రికి భయమని రేగా కాంతారావు సోషల్ మీడియా వేదిక కామెంట్స్ చేశారు.ముఖ్యమంత్రి పర్యటన నిలిపివేయాలని రేగా సోషల్ మీడియా వేదిక గా డిమాండ్ చేశారు.



## జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు

**ఖమ్మం, మహా:** గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు అక్రమ రవాణా నియంత్రణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. అదేవిధంగా అర్ధరాత్రి సమయాల్లో తీరుగుతున్న అనుమానిత వ్యక్తుల వివరాలు, వేలిముద్రలను పోలీస్ అధికారులు తనిఖీ చేస్తున్నారని తెలిపారు. విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు నియంత్రణలో వుంటాయాని, అందులో భాగంగానే అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు పోలీస్ గస్తీ పెంచి, పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. రైల్వే స్టేషన్, బస్టాండ్, హోటళ్ళు, లాడ్జీలపై పోలీసులు సోదాలు నిర్వహించి అనుమానిత వ్యక్తుల పూర్తి వివరాలను సేకరించి, అనంతరం వారికి వెసులుబాటు కల్పిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు.అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణా కట్టడి చేసేలా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసిన జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని తెలిపారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 31 మంది బైండోవర్



**ఖమ్మం, మహా:** గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరగాలంటే గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా నిర్వహిస్తున్న మద్యం అమ్మకాలను కట్టడి చేయాలని మధిర రూరల్ సిఐ డి.మధు అన్నారు. సోమవారం మధిర రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిఐ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్న 31 మంది దుకాణ యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించి, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో మద్యం మత్తులో ఘర్షణ వాతావరణంతో పాటు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉంటుందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లోని కిరాణా షాపుల్లో బెల్ట్ దందా సరికాదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యం



**నేలకొండపల్లి,మహా:** మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండ్రసీస్ లిమిటెడ్ నష్టాలలో ఉన్నప్పటికీ రైతులు, సిబ్బంది సంక్షేమం కోసం ముందుకు సాగుతున్నట్లు ఫ్యాక్టరీ వ్యవస్థాపకులు, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. మండలం లోని రాజేశ్వరపురం వద్ద నున్న మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీ లో సోమవారం క్రషింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఫ్యాక్టరీ అభివృద్ధికి యం.డీ. కృష్ణయ్య నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఫ్యాక్టరీ అభివృద్ధి కి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. చెరుకు మరింత సాగు చేసి ఫ్యాక్టరీ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. రైతు సోదరుల కోరిక మేరకు ఉచితంగా అందిస్తున్న పావుకిలో పంచదార ను మరో పావుకిలో అదనంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కేన్ కమీషనర్ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కేన్ కమీషనర్ రవీందర్రావు, ఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కోటయ్య, డీజీఎం అప్పారావు, హెచ్.ఆర్. నరేష్, సీడీసీ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్రెడ్డి రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొత్త అస్త్రంగా 'నోటా'

## పంచాయతీ పోరులో అభ్యర్థులకు పెరిగిన టెన్షన్

| టీఈ-పోల్ యాప్‌తో ఓటరుకు డిజిటల్ శక్తి | ఎన్నికల ప్రచారంలో కఠిన నియమావళి | మంత్రులకు అధికారిక వాహనాలు నిషేధం | విద్వేష ప్రచారానికి తావులేదు |
|---|---|---|---|

### గెలిచినా సభ్యత్వం రద్దు, జైలు శిక్ష హెచ్చరిక




**ఖమ్మం బ్యూరో, మహా:** తెలంగాణలో జరగనున్న పంచాయతీ ఎన్నికలు ఈసారి సరికొత్త రూపు సంతరించుకున్నాయి. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలకే పరిమితమైన 'నోటా' ఆప్షన్ ఇప్పుడు గ్రామస్థాయి పోరులోనూ అడుగుపెట్టడం అభ్యర్థులలో గుబులు రేపుతోంది. బ్యాలెట్ పత్రాలపై అభ్యర్థుల గుర్తుల పక్కనే 'నోటా' గుర్తు ముద్రించడం ద్వారా, నచ్చని అభ్యర్థులకు వ్యతిరేకంగా ఓటరు తన నిరసనను నిక్కచ్చిగా తెలియజేసే చారిత్రక అవకాశం తొలిసారిగా దక్కింది. 2013లో ఎన్నికల కమిషన్ తీసుకున్న ఈ విప్లవాత్మక నిర్ణయం ఇప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికలకు వర్తించలేదు. అయితే, ఈ పల్లె పోరాటంలో 'నోటా' ఏ అభ్యర్థి ఓటు బ్యాంకును చీలుస్తుందో, ఎవరి గెలుపోటములను ప్రభావితం చేస్తుందోనని అభ్యర్థుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఓటరు తన తీర్పును స్పష్టం చేయడానికి ఈ కొత్త మార్గం గెలుపు సమీకరణాలను పూర్తిగా మార్చనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) పంచాయతీ ఎన్నికల ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ, పారదర్శకతను పెంచేందుకు 'టీఈ-పోల్' అనే మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ డిజిటల్ సౌకర్యం ద్వారా ఓటర్లు తమ ఓటరు స్లిప్‌ను సులభంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, పోలింగ్ కేంద్రం చిరునామాను తెలుసుకోవచ్చు. ఇంతేకాక, ఎన్నికల ప్రక్రియలో ఏవైనా అక్రమాలు లేదా సమస్యలు కనిపిస్తే, పోలింగ్ ప్రక్రియపై ఫిర్యాదులు చేసే వెసులుబాటు కూడా ఈ యాప్‌లో ఉంది. ఫిర్యాదుల పరిష్కార ప్రగతిని సైతం ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం కల్పించడం ద్వారా, ఓటర్లను కేవలం ఓటు వేసే యంత్రాలుగా కాకుండా, ఎన్నికల పర్యవేక్షణలో క్రియాశీల భాగస్వాములను చేయడంలో ఎస్ఈసీ ఒక ముందడుగు వేసింది. పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నిష్పాక్షికతను కాపాడేందుకు ఎస్ఈసీ కఠినమైన నియమావళిని అమలు చేస్తోంది. దీనిలో భాగంగా, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రచార కార్యకలాపాలపై కీలక ఆంక్షలు విధించింది. గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి వెళ్లే సందర్భంలో అధికారిక వాహనాలను, ప్రభుత్వ సిబ్బందిని వినియోగించకూడదని స్పష్టం చేసింది. అంతేకాక, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున, ఈ ప్రజాప్రతినిధులు కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపనలు లేదా ప్రారంభోత్సవాలు చేయడాన్ని నిషేధించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు మేయర్లు, సర్పంచ్‌లు, ప్రభుత్వోద్యోగులు ఎవరూ కూడా పోలింగ్ లేదా కౌంటింగ్ ఏజెంట్లుగా వ్యవహరించరాదని ఎస్ఈసీ ఆదేశాలు జారీ చేసింది.

### ప్రచార గడువుపై నిబంధనలు

పంచాయతీ పోరులో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు ప్రచారం కోసం కేవలం వారం రోజులు మాత్రమే కేటాయించడం జరిగింది. ఈ స్వల్ప వ్యవధిలోనే ఓటర్లను చేరుకునేందుకు అభ్యర్థులు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. పోలింగ్ ముగియడానికి నిర్దేశించిన సమయానికి సరిగ్గా 44 గంటల ముందు ప్రచారం తప్పనిసరిగా నిలిపివేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) తన మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొంది. ఈ కఠిన గడువు అభ్యర్థుల ప్రచార వ్యూహాలపై ఒత్తిడి పెంచుతోంది. నిర్ణీత సమయాన్ని దాటి ప్రచారం కొనసాగితే, ఎన్నికల నియమావళి ఉల్లంఘనగా పరిగణించి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

### కుల, మత విద్వేషాలు రెచ్చగొడితే అనర్హత

ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు అనుసరించాల్సిన నైతిక ప్రమాణాలపై ఎస్ఈసీ గట్టి నిబంధనలు విధించింది. పంచా యతీ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి అభ్యర్థి లేదా వారి ప్రతినిధులు ఎవరైనా కులం, మతం, జాతి, వర్గం, భాషా ప్రాతిపదికన ప్రజల మధ్య విభేదాలు, విద్వేషాలు రెచ్చగొట్టకూడదని ఆదేశించింది. ఇలాంటి చర్యలను అవినీతి చర్యగానే పరిగణించడమే కాకుండా, విద్వేషపూరిత ప్రచారం ద్వారా గెలిచిన అభ్యర్థుల సభ్యత్వం కూడా రద్దు చేయబడుతుందని ఎస్ఈసీ హెచ్చరించింది. అంతేకాక, విద్వేషాలను రెచ్చగొట్టడం అనేది ఎన్నికల నేరంగా పరిగణించి, నేరం రుజువైతే మూడేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఓటర్లకు తాయిలాలు ఇవ్వజూపడం, బెదిరించడం, దొంగ ఓట్లను ప్రోత్సహించడం వంటివి కూడా తీవ్ర నేరాలుగా పరిగణించబడతాయి.

మహా పత్రిక
ANN తెలుగు

# అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల**

### అభివృద్ధి పనుల భూ సేకరణ అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలి

### మార్చి 2026 నాటికి రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి

### మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై సమీక్షించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం,మహా:** అభివృద్ధి పనుల నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సోమవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులపై నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ప్రస్తుతం వర్కింగ్ సీజన్ నడుస్తుందని, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మున్నేరు నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బైపాస్ రోడ్డు నుంచి కేబుల్ బ్రిడ్జి వరకు మొదటి ప్రాధాన్యతగా, కేబుల్ బ్రిడ్జి నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వరకు రెండవ ప్రాధాన్యతగా పెండింగ్ భూ సేకరణ త్వరగా క్లియర్ చేయాలని మంత్రి తెలిపారు. మున్నేరు నదికి ఇరు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం భూముల బదలాయింపు కోసం అడ్వాన్స్ పోజిషన్ వెంటనే అందించాలని సంబంధిత రాష్ట్ర స్థాయి



అధికారులను మంత్రి చరవాణిలో ఆదేశించారు. మార్చి 2026 నాటికి మున్నేరు నది రీటైనింగ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని, ప్రతి నెల ఎంత మేరకు పనులు పూర్తవుతాయో నిర్దిష్ట ప్రణాళిక తయారు చేసి సమర్పించాలని మంత్రి సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలకు, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నూతన టెక్నాలజీతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరగాలని, హైదరాబాద్ దుర్గం చెరువు, కరీంనగర్ మానేరు నదిపై గతంలో కేబుల్ బ్రిడ్జిలు ఉన్నాయని, రాష్ట్రంలో 3వ కేబుల్ బ్రిడ్జి ఖమ్మం నగరంలో నిర్మాణం అవుతుందని, కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి అనుగుణంగా అవసరమైన పవర్ లైన్స్, విద్యుత్ స్తంభాల తరలింపు పనులు 15 రోజులలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. త్రాగునీటి పైప్ లైన్, పవర్ లైన్ తరలింపు పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. కేబుల్ బ్రిడ్జిపై లైటింగ్ అద్భుతంగా ఉండేలా చూడాలని, రాష్ట్రంలో 3 కేబుల్ బ్రిడ్జిలలో మన కేబుల్ బ్రిడ్జి ఆకర్షణీయంగా ఉండేలా చూడాలని, దీనికి సంబంధించి అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్.టి.పి. నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలని, క్షేత్ర స్థాయిలో ప్రజలను ఒప్పించి భూ సేకరణ పూర్తి చేసి సంబంధిత ఏజెన్సీలకు త్వరగా భూమి అప్పగించాలని అన్నారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, విద్యుత్ ఎస్ఇ, తహసీల్దార్ లు రాంప్రసాద్, సైదులు, ఏజెన్సీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిజెపి,జనసేన తల్లాడ సర్పంచ్ అభ్యర్థిగా చల్లా నాగులు

**తల్లాడ, మహా :** తల్లాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చల్లా నాగులు బరిలో నిలవనున్నారు. బిజెపి జనసేన పార్టీ అభ్యర్థిగా చల్లా నాగులు పోటీకి సిద్ధమయ్యారు. అనతి కాలంలోనే కార్యకర్త స్థాయి నుంచి మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మద్యం నగదు పంపిణీ చేస్తేనే గెలుస్తాము అనే భావనలో ఉన్న ప్రస్తుత రోజులలో జనాలకు సేవ చేసే భావంతో గట్టిపద్యర్థులపై ఎంపీటీసీగా పోటీ చేసి గెలుపొందారు. యువత రాజకీయాలలోకి రావడం వల్ల సమస్యలు త్వరగా పరిష్కారమవు తాయని భావాలతో రాజకీయాలలోకి ప్రవేశించి సేవ అనే భావంతో అనేక సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నారు. తమ వద్దకు వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపే విధంగా ప్రయత్నం చేస్తారని పేరు పొందారు. ప్రస్తుత రాజకీయ గడ్డు పరిస్థితుల్లో కూడా తనకంటూ పొందిన పేరును పదిలంగా ఉంచుకున్నారు. తల్లాడ పంచాయతీ దశాబ్దాలుగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని పలువురు సర్పంచులు పేరుకు మాత్రమే పనిచేశారు. ప్రజా సమస్యలు తెలిసిన నాయకుడు సర్పంచిగా గెలిస్తే పంచాయతీ పరిధిలోని కొన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు






## దీక్షా శిబిరాన్ని సందర్శించిన డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి

**మణుగూరు, మహా:** మణుగూరు ఆర్టీసీ డిపోలో కార్మికుల సమస్యల పరిష్కారానికి జేఏసీ నేతృత్వంలో జరుగుతున్న దీక్షా శిబిరాన్ని సోమవారం 10వ రోజు ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య సందర్శించారు. ఈ సందర్భంగా జేఏసీ ఆర్టీసీ కార్మికులు ఆయనకు తమ సమస్యలపై సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తాను చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని తుళ్లూరు బ్రహ్మయ్య ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్మిక చేసిన మాట్లాడుతూ.. మణుగూరు డిపో నుండి గోదావరిఖని రూట్లలో గతంలో ఎక్స్ ప్రెస్ రూట్లుగా కండక్టర్‌తో నడిచిన సర్వీసులను ఇప్పుడు ఏకపక్షంగా సూపర్ లగ్జరీగా మార్చి సింగిల్ డ్రైవర్‌తో నడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల సంస్థకు ఆదాయం పడిపోవడంతో పాటు మహాలక్ష్మి పథకం ప్రయోజనాలు ప్రయాణికులకు అందకపోవడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి నెలకొన్నట్లు జేఏసీ వివరించింది. గోదావరిఖని రూట్లను తిరిగి పాత విధంగా ఎక్స్ ప్రెస్ సర్వీసులుగా మార్చి కండక్టర్‌తో నడపాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఏ.కృష్ణ, కె.రామారావు, పి.శేఖర్, వైఎన్ రావు, ఎస్ రవీందర్, ఎంఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం , సారపాక లోని సెయింట్ తెరిసా పాఠశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు వేదికైంది . సెయింట్ తెరిసా పాఠశాలలో 1991నుండి 2016సంవత్సరం వరకు కలిసి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు .25 సంవత్సరాల తర్వాత ఆనందోత్సవాల మధ్య సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో కలుసుకొని తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత ఇలా కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, పదవ తరగతి తర్వాత ఉన్నత చదువులు చదివి ఉద్యోగరీత్యా కొంతమంది వ్యాపార రీత్యా ,కొంతమంది వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్నారని వారందరిని ఇక్కడ కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి ఉత్సవాలు జరపడం వలన మిత్రుల కష్టసుఖాలు తెలుసుకుని మేమున్నామ్మనే నమ్మకాన్ని అందరిలో కలిగించవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో 1991 నుండి 2016 వరకు చదివిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

## ఇండ్లు కూల్చి రహదారి నిర్మించడం కాంగ్రెస్ చేస్తున్న దుర్మార్గమైన చర్య

**ఖమ్మం సిటీ, మహా:** స్థానిక పత్తి మార్కెట్ నుండి ప్రకాష్ నగర్ మరియు శ్రీనివాస్ నగర్ మీదుగా దంసలాపురం రోడ్డు కు అనుసంధానం చేస్తూ కొన్ని వందల ఇండ్లను ఏకపక్షంగా నిర్లక్ష్యంగా కూలుస్తూ వేస్తున్న బైపాస్ రోడ్డు వల్ల కొన్ని వందల జీవితాలను నాశనం చేస్తూన్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శీలం పాపారావు అన్నారు . కనీస ఇండ్లు కోల్పోతున్న వారికే నష్ట పరిహారంకానీ , ప్రత్యామ్నాయ నివాస సదుపాయాలను ఏర్పాటు చేయకుండా ఉన్నపలాన ఇండ్లు ఖాళీ చేసి వెళ్ళమనడం ఈ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అని ఆయన దుయ్యబట్టారు.

# ముఖ్యమంత్రి పర్యటనపై బీఆర్ఎస్ ఆగ్రహం

## ముఖ్యమంత్రి పర్యటన ఆపాలి... ఎన్నికల నిబంధనలకు విరుద్ధం

### బీసీలకు మేలు నిరూపిస్తే రాజీనామా చేస్తా

### ఖమ్మం అభివృద్ధిపై శ్వేతపత్రం ఇవ్వండి

### ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సవాల్






**ఖమ్మం,మహా:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటనపై స్థానిక బీఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సోమవారం ఖమ్మం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి పర్యటనపై, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై తీవ్ర ఆక్షేపణలు వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ ముఖం పెట్టుకుని ఖమ్మం జిల్లాకు వస్తున్నారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరు జిల్లాల్లో ముఖ్యమంత్రి పర్యటన స్థానిక సంస్థల ఓటర్లను, ముఖ్యంగా జోగులాంబ గద్వాల, భద్రాద్రి, ఖమ్మం జిల్లాల ఓటర్లను ప్రభావితం చేసేందుకు జరుగుతోందని, ఇది ఎన్నికల నిబంధనలకు స్పష్టమైన విరుద్ధమని మధుసూదన్ ఆరోపించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్, కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే జోక్యం చేసుకుని ముఖ్యమంత్రి పర్యటనను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### బీసీ రిజర్వేషన్ల మోసంపై ఘాటు విమర్శలు

బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని తాతా మధుసూదన్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం కన్నా ఎక్కువ మేలు చేసినట్లు నిరూపిస్తే, తాను రాజీనామా చేయడానికి సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్రం ప్రకటించిన 42% రిజర్వేషన్ ఒక నంబర్ గేమ్ మాత్రమేనని, అసలు అమలుకు నోచుకోలేదని మండిపడ్డారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 571 గ్రామ పంచాయతీలకు 22.2% ప్రకారం 127 బీసీ సర్పంచ్ స్థానాలు రావలసి ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 54 స్థానాలు మాత్రమే ఇచ్చి బీసీలకు పెద్ద ద్రోహం చేసిందని ఆయన వ్యాఖ్యానించారు.

### అభివృద్ధి శూన్యం, శ్వేతపత్రం డిమాండ్

**జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, అభివృద్ధి పూర్తిగా శూన్యంగా మారిందని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఖమ్మం జిల్లాకు ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో వివరిస్తూ శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రహదారులు, గ్రామీణ ప్రగతి, పట్టణ ప్రగతి, చెత్త సేకరణ, పల్లె ప్రగతి కార్యక్రమాలు పూర్తిగా కుంగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.**

### రైతుల దుస్థితిపై మండిపాటు

రైతుల దుస్థితి భరించలేని విధంగా ఉందని, ఈ ప్రభుత్వం రైతులకు శత్రువులా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నేత విమర్శించారు. మద్దతు ధర పేరుతో రైతులకు దగా, ఖమ్మం మార్కెట్‌లో దళారుల దందా, వరద సాయంలో భారీ నిర్లక్ష్యం, పీఏసీఎస్ వద్ద యూరియా కోసం రైతులు రాత్రంతా కాచిన ఘటనలు కాంగ్రెస్ పాలనకు నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఎన్నికల విలువలను దిగజార్చడమేనని, ఇందిరమ్మ చీరలు ఇచ్చామంటూ మహిళలు చీరలు కట్టుకొని కాంగ్రెస్‌కు ఓటేయాలని ముఖ్యమంత్రి బహిరంగంగా చెప్పడం సిగ్గుచేటు అని ఆయన ఘాటుగా విమర్శించారు. రైతులు, పేద మహిళలు, నిరుద్యోగులు, యువతతో సహా రాష్ట్రంలోని ప్రతి వర్గాన్ని ఈ ప్రభుత్వం మోసం చేసిందని, అన్ని వర్గాలు మోసపోయినట్లు గ్రహిస్తున్నాయని అన్నారు. ప్రజల కోసం, తెలంగాణ కోసం ఈ దుర్మార్గ పాలనకు ముగింపు తప్పదని పేర్కొంటూ, కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని తాతా మధుసూదన్ మీడియా మిత్రులకు విజ్ఞప్తి చేస్తూ ప్రసంగం ముగించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం సహా పలువురు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ఆచార్లగూడెం ఏకగ్రీవంకు నామినేషన్లు



**నేలకొండపల్లి, మహా:** స్థానిక పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్లు రెండో రోజు జోరుగా జరిగింది. మండలం లోని 32 గ్రామ పంచాయతీ లలో నామినేషన్ల కు ప్రక్రియ ను చేపట్టారు. 10 నామినేషన్ కేంద్రాలలో నామినేషన్లు వేయటానికి డప్పు, వాయిద్యాలతో భారీ ర్యాలీ నడుమ నామినేషన్లు సందడి నెలకొంది. ఆచార్లగూడెం గ్రామ పంచాయతీ ఎస్సీ మహిళ కు రిజర్వ్ చేయటంతో అన్ని పార్టీలు సమావేశం ను నిర్వహించి ఏకగ్రీవం చేసుకునేందుకు సింగిల్ నామినేషన్ వేశారు. సర్పంచ్, 8 వార్డులకు నామినేషన్ వేశారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీకాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత భారీ ర్యాలీ నడుమ నామినేషన్ దాఖలు చేశారు. మోటాపురం లో సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు నామినేషన్ వేశారు. నామినేషన్ కేంద్రాలను జిల్లా పరిషత్ . సీఈవో దీక్షా సందర్శించారు. ఏర్పాట్లు గురించి చర్చించారు.



## మోటివేషనల్ స్పీకర్ పోలీస్ కవి ప్రసాద్

**బూర్గంపహాడ్ మహా:** మోటివేషనల్ స్పీకర్ పోలీస్ కవిప్రసాద్ చే నాగినేని ప్రోలు రెడ్డి పాలెం హై స్కూల్ లో తనదైన శైలిలో అద్భుతమైన మోటివేషనల్ క్లాస్ లు తీసుకున్నారు ముఖ్యంగా టెన్త్ క్లాస్ పిల్లలు 10/10 ఎలా సాధించాలి జాతీయ అవార్డులు ఎలా కొట్టాలి ఉన్నతమైనటువంటి ఉద్యోగాలు ఎలా సాధించాలి కవి ప్రసాద్ నాగినేని రెడ్డి పాలెం జిల్లా పరిషత్ పాఠశాల లో 561(10/10) మార్కులు దాటిన వారికి 10000/- రూపాయలు మరియు గోల్డ్ మెడల్ ఇస్తాను అని అన్నారు. సామాజిక విలువల గురించి సామాజిక స్పృహ గురించి సబ్జెక్ట్ ని అధ్యయనం చేసే విధానం గురించి పాజిటివ్ వ్యాల్యూస్ గురించి హార్డ్ వర్కింగ్ గురించి ఎన్ని గంటల వరకు చదవాలి ఎలా చదవాలి ఎలా గుర్తు పెట్టుకోవాలి ఎలా సాధించాలి అనే విషయాలు కళ్ళకు కట్టినట్లుగా కథల తోటి పద్యాలతోటి పాటలతోటి అభినయం తోటి ఒక్కటేమిటి ఎన్నో కలల తోటి అద్భుతమైనటువంటి మోటివేషనల్ క్లాస్ లో అందించారు పోలీస్ కవి ప్రసాద్ గారు విద్యార్థులు విచక్షణ అంటే ఏమిటి పాజిటివ్ వాల్యూ అంటే ఏమిటి? హార్డ్ వర్కింగ్ అంటే ఏమిటి అధ్యాయం అంటే ఏమిటి విషయాలపై అద్భుతమైనటువంటి కథలు అభినయాల ద్వారా పిల్లలకి బోధించడం నిజంగా పిల్లలకి ఇటువంటి క్లాసులు ఎంతో అవసరం అని హెడ్మాస్టర్ (యం. ఈ ఓ) తెలియపరిచారు. ఇటువంటి క్లాసులు మన మండలం అంతా కూడా ఉంటే బాగుంటదని చెప్పేసి విద్యార్థులు అటు టీచర్లు చాలా వ్యక్తం చేస్తున్నారు సెల్ఫోన్లకి ఈ మూడు నెలలు దూరంగా ఉండాలని టీవీ లకి దూరంగా ఉండాలని సూచించారు పిల్లలకి చాలా ప్రేరణ కలిగిందని జీవన విధానానికి అద్దం తోడ్పడుతుందని అర్థం నిజాన్ని వ్యక్తపరుస్తుందని అలాగే గడియారం అనేది కాలం కాదని గడియారం కూడా ఒక వస్తువేనని అయితే అది నిజమైన తత్వాన్ని చూపెడుతూ ఉందని కాబట్టి విద్యార్థులందరూ కూడా ఒక గడియారం లాగ 24 గంటలు కష్టపడాలని 24 గంటలు 24 సంవత్సరాలు వచ్చే వరకి కష్టపడాలని అప్పుడు అనుకున్న లక్ష్యాన్ని సాధించిన ఈజీ అవుతుందని తెలియపరిచారు చాలా సంతోషంగా క్లాసులు వినడం జరిగింది నిజంగా సరస్వతి కటాక్షం కలిగిన మహా వ్యక్తిని చూశానని హెడ్మాస్టర్ చెప్పడం అభినందనీయం పిల్లలు కూడా చాలా హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో యం. ఈ. ఓ పాల్గొన్నారు.(ఎహెచ్. యం) మరక యదుసింహ గారు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల సహాయక కేంద్రాల పరిశీలన

**సత్తుపల్లి, డిసెంబర్ 1: మహా:** తెలంగాణ రాష్ట్రంలో మూడు విడతలుగా నిర్వహిస్తున్న పంచాయితీ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థులు పాటించవలసిన నియమాలు, నామినేషన్ కు జతపరచవలసిన ధ్రువపత్రాలపై అవగాహన కలిగించే విధంగా సత్తుపల్లి ఎం.పీ.డీ.వో కార్యాలయ పరిధిలోని ఏర్పాటుచేసిన సహాయక కేంద్రాలను కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కిష్టారం గ్రామంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని సందర్శించి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సత్యనారాయణ, ఎం.పీ.డీ.వో నాగేశ్వరరావు, మాస్టర్ ట్రైని మధు, కిష్టారం గ్రామ కార్యదర్శి ఎం.వి రమణ, తదితరులు పాల్గొన్నారు.




# కౌలు రైతు వీరన్నది ప్రభుత్వ హత్యే

## మోసపు బాండ్లతో రైతుల జీవితాలతో చెలగాటం

### రైతాంగానికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది.. రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు ఫైర్

**నేలకొండపల్లి, మహా:** ఖమ్మం జిల్లాలో రైతు ఆత్మహత్యపై మాజీ మంత్రి తీవ్ర ఆగ్రహం – రైతు భరోసాపై కాంగ్రెస్ డ్రామా అంటూ ధ్వజం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా కౌలు రైతులకు రైతు భరోసా పథకం అమలుపై రేవంత్ సర్కార్ అనుసరిస్తున్న వైఖరిని ఎండగడుతూ... ఖమ్మం జిల్లాలో కౌలు రైతు బానోతు వీరన్న ఆత్మహత్యను ప్రభుత్వ హత్య' గా అభివర్ణించారు. సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందించిన హరీష్ రావు... కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతుల బతుకులకు భరోసా లేకుండా చేస్తోందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందిన కౌలు రైతు బానోతు వీరన్న ఆత్మహత్య అత్యంత బాధాకరమని పేర్కొంటూ, ఈ మరణానికి ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. "కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పి, నేడు వారి బతుకులకు భరోసా లేకుండా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. పురుగుల మందు తాగుతూ.. పండించిన పంటకు ధర రాక, అప్పులు తీర్చే దారిలేక చనిపోతున్నా అని వీరన్న తీసుకున్న సెల్ఫీ వీడియో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు నిదర్శనం. వీరన్నది ఆత్మహత్య కాదు, ప్రభుత్వం చేసిన హత్యనే," అంటూ మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు కౌలు రైతులకు ఏడాదికి రూ. 15,000 రైతుభరోసా ఇస్తామని బాండ్లు రాసిచ్చి, అధికారంలోకి వచ్చాక మోసం చేయడం దుర్మార్గమని హరీష్ రావు విమర్శించారు. పండించిన పంటను కొనే దిక్కులేక, మద్దతు ధర రాక, దళారుల దోపిడీకి రైతులు బలవుతున్నారని ఆవేదన



వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్లే బతుకులు భారమై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటు న్నారని ఆయన స్పష్టం చేశారు. వీరన్న సెల్ఫీ వీడియోలో చెప్పిన మాటలకైనా ఈ ప్రభుత్వానికి చలనం వస్తుందా అని ప్రశ్నించిన హరీష్ రావు... ఇచ్చిన హామీ ప్రకారం కౌలు రైతులకు ఎప్పుడు రైతు భరోసా ఇస్తారని డిమాండ్ చేశారు. "మీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇంకెంత మంది రైతులను బలి తీసుకుంటారు?" అని నిలదీశారు. రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటన నేపథ్యంలో... కౌలు రైతు బానోతు వీరన్న కుటుంబాన్ని పరామర్శించాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. అదే సమయంలో, రైతులెవరూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని చేతులు జోడించి విన్నవించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు. "వచ్చేది కేసీఆర్ గారి ప్రభుత్వమే.. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయి... ఎవరూ అధైర్యపడకండి" అంటూ మాజీ మంత్రి తమ ట్వీట్‌ను ముగించారు.

## సీతారామ లిఫ్ట్ పనులలో విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

**దమ్మపేట, మహా :** స్థానిక మండల పరిదిలోని నాగుపల్లి శివారులో జరుగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పనులలో అపశృతి చోటుచేసుకుంది. మద్యప్రదేశ్ కు చెందిన రాంసింగ్ గోండి సోమవారం ఇరిగేషన్ ప్రాజెక్టు కు చెందిన కాలువ లో డ్రిల్లింగ్ చేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయమై స్థానిక పోలీసు స్టేషన్ లో ఇరిగేషన్ పర్యవేక్షకుడు కృష్ణ ఫిర్యాదు మేరకు యస్.ఐ. సాయికిషోర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# జీరో నిబంధన

## కేరాఫ్ నారాయణ అతీగతీ లేని బ్రాంచ్లు

- పర్మిషన్ లేని కాలేజీలకు ఇంటర్మీడియట్ విద్యాశాఖ పరిరక్షణ..!
- డిఐఇఓ రవిబాబే వెన్నూ దన్నని ఆరోపణ
- చర్యలు చేపట్టకపోతే ఉద్యమాలు
- ఆగ్రహించిన పిడిఎస్‌యూ నేతలు.

**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం జిల్లాలో అనుమతులు లేని నారాయణ విద్యాసంస్థలకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు కొమ్ము కాస్తున్నారంటూ పి.డి.ఎస్. యూ నేతలు డివిజన్ అధ్యక్షులు సాధిక్ నగర అధ్యక్షులు హరి చంద్ర ప్రసాద్ లు ఆరోపించారు. సంఘం నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మంజిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ రవి బాబుగారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు వినతిపత్రం లో జిల్లా అధికారి రవి బాబు దృష్టికి నారాయణ కాలేజీ లో విద్యార్థుల పైన జరుగుతున్న అధ్యాపకుల అసభ్యకరమైన ప్రవర్తనలు మరియు వెలుగుమాట్లాలోని నారాయణ కాలేజీకి పర్మిషన్ లేకుండా నే విద్యార్థులను విద్యార్థితల్లీ తండ్రులను మోసం చేసి అడ్మిషన్స్ పేరుతో లక్షల రూపాయలు ఫీజులు దోపిడీ చేస్తున్నారుఅని ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు ద్రుష్టికి తీస్కొని వెళ్లగా స్పందించి నా అధికారి గతంలో నే మేము లెటర్ కాలేజీ యాజమాన్యం కు ఇచ్చాము కానీ. వారు పర్మిషన్ కోసం తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు లో పర్మిషన్ పెట్టాము నేను మళ్లీ లేటర్ ఇస్తా అన్నారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఖమ్మం డివిజన్ అధ్యక్షులు సాధిక్,నగర అధ్యక్షులు హరి చంద్ర ప్రసాద్ లు పాల్గొని అని మాట్లాడుతూ.. నారాయణ విద్యాసంస్థల్లో ఇటీవల విద్యార్థు లను అసభ్యకర మాటలతో వేధించిన అధ్యాప కులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చట్టాలను ఉల్లం గించి అడ్మిషన్లు ఒకచోట, తరగతులు మరో చోట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా బ్రాంచ్లు నడపడం, అధిక ఫీజులు వసూలు చేయడం వంటి అక్ర మాలకు పాల్పడుతున్నా సంబంధిత శాఖ అధి కారుల చర్యలే లేవని విమర్శించారు. ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవిబాబు తరహాలో అటు ప్రభుత్వాన్నీ, ఇటు విద్యార్థుల్నీ బాహాటంగా మోసగిస్తున్నా సంబంధిత అధి కారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని వారు ప్రశ్నించారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ మాఫియా పట్టు మరింత పెరుగుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. అడ్డుకోవాల్సిన డీఐఈఓ వారికే కొమ్ముకాస్తున్నాడని, తక్షణమే ఆయనపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యూ నేతలు అన్నారు. అక్రమంగా నడుస్తున్న సదరు బ్రాంచ్లను వెంటనే సీజ్ చేయాలని, విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవ ర్తించిన సిబ్బందిపై కఠిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. పై తమ డిమాండ్లను అమలు చేయకపోతే జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత స్థాయి ఆందోళనలు చేపడతామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నగర ఉపాధ్యక్షులు అశోక్,నాయకులు తరుణ్,సిద్దు తదితరులు పాల్గొన్నారు





## బీజేపీ అభ్యర్థి రాంబాబు నామినేషన్

**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట మండలం జమ్మిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి బీజేపీ అభ్యర్థి తానికొండ రాంబాబు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రాంబాబు అనుచరులు పెద్ద సంఖ్యలో హాజరై మద్దతు తెలిపారు. నామినేషన్ దాఖలు సమయంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మెట్ట వెంకటేష్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిని రమాదేవి నామినేషన్



**దమ్మపేట ,మహా:** పట్టణానికి చెందిన పగడాల రాంబాబు సతీమణి పగడాల రమాదేవి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గా సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి అక్షిత ఈ మేరకు నామినేషన్ పత్రాలను స్వీకరించారు. చిన్నశెట్టి చిట్టిబాబు ప్రతిపాదించగా ,చిన్నశెట్టి యుగంధర్ సమక్షంలో ఆమె నామినేషన్ వేసిన అనంతరం మాట్లాడుతూ పంచాయతీ వ్యవస్థ ను సక్రమమైన గాడిలో పెట్టాలనే దృఢ సంకల్పంతో నే ఎన్నికల బరిలోకి రావడం జరిగిందన్నారు. గతంలో అనేక అవకతవకలు ఎన్ని జరిగినా ,ఆనాడు వార్డు సభ్యులు గా ఉన్న పగడాల రాంబాబు అనే ఒకే ఒక్క వ్యక్తి మాత్రమే ప్రశ్నించారని , అతని భార్య గా నేను కూడా అదే ధోరణితో ప్రజలకు సేవచేయాలనే ఉద్దేశ్యం తో పోటీ చేస్తున్నానని ,ప్రజల అండదండలు అందిస్తారని ఆశిస్తున్నానంటూ కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు సీఎం చేతుల మీదుగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం

### ఏర్పాట్లు పూర్తి పర్యవేక్షించిన మంత్రి తుమ్మల





**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** విద్యార్థులకు విద్యారంగంలో బంగారు భవిష్యత్తును కల్పించేందుకు వివిధ కోర్సులను ప్రవేశపెడుతూ కొత్తగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పక్కన ఉన్న ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో నూతనంగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్ యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు మొదలై పూర్తి చేసుకుంది. పూర్తయిన యూనివర్సిటీని మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అంతేకాకుండా సభ వేదికను కూడా ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొనే సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల చదువుల సౌకర్యాల భవిష్యత్తుపై ప్రసంగించనున్నారు. యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు గత వారం రోజులుగా కొనసాగాయి. సోమవారం కూడా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని తుమ్మల నాగేశ్వరావు అధికారులకు సూచించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తును కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. సీఎం సభ జయప్రదం చేసేందుకు అధికారులందరూ సహకరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మంత్రి తుమ్మల వెంట జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఇతర శాఖ అధికారులు ఉన్నారు.

# రైతన్నలకు అండగా ఉంటా



**నేలకొండపల్లి, మహా:** నేలకొండపల్లి మండలం, రాజేశ్వరపురం గ్రామం లోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 2025-26 సీజన్ చెరకు గానుగ సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, కర్మాగార వ్యవస్థాపకులు నామ నాగేశ్వరరావు, చిన్నమ్మ దంపతులు ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని చెరకు గానుగ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైతులను నామ ఆప్యాయంగా పలకరించి, వారి బాగోగులు గురించి తీసుకున్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ కర్మాగారం కొన్నప్పటి నుండి ఆర్థికంగా భారీ నష్టాలు వస్తున్నప్పటికీ ఒక రైతు బిడ్డగా రైతుల కష్టాలు తెలిసిన వాడిగా రైతన్నలకు అండగా ఉంటూ రైతు శ్రేయస్సు దృష్ట్యా కర్మాగారాన్ని నడిపిస్తున్నాము అని తెలిపారు. దేశంలోనే తొలి సారిగా రైతు సోదరుల కోరిక మేరకు టన్ను చెరుకు సరఫరా చేసిన రైతులకు అరకిలో పంచదార 2026-27 గానుగ సీజన్లో ఉచితంగా ఇస్తామని నామ ప్రకటించారు. ఈ కర్మాగారం అభివృద్ధికి మేనేజింగ్ డైరెక్టర్ నామ కృష్ణయ్య అహర్నిశలు కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో కూడా సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. కర్మాగారాన్ని నమ్ముకొని దాని వెనుక వేలాది మంది రైతులు, వందలాది కుటుంబాల జీవనం ఉందని, అందుకే ఎన్ని కష్టాలు, నష్టాలూ వచ్చినప్పటికీ నిబద్ధతతోనూ ఈ కర్మాగారాన్ని ముందుకు తీసుకుపోతున్నామని నామ స్పష్టం చేశారు. రైతు సోదరులందరూ చెరకు విరివిగా సాగు చేసి కర్మాగారం అభివృద్ధికి తోడ్పడటంతో పాటు రైతు సోదరులు అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నామన్నారు. రైతులు అభివృద్ధి తనకు ముఖ్యమని, రైతులతోనే కర్మాగారం ముందుకు సాగుతుందని నామ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఏ చెక్కర కర్మాగారం ఇవ్వని విధంగా టన్నుకు అత్యధిక మద్దతు ధర ఇవ్వడంతో పాటు, రైతులకు ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీకి కంటే మధుకాన్ చెక్కర కర్మాగారం అధిక సబ్సిడీ ఇవ్వడం విశేషంగా చెప్పుకోవచ్చు. దేశీయంగా అనేక రాష్ట్రాల్లో చెక్కర పరిశ్రమలు మూతబడుతున్నప్పటికీ తెలంగాణ బిడ్డగా చెరకు రైతుల సంక్షేమం కొరకు కర్మాగారాన్ని నడిపిస్తూ కృషి చేస్తున్న నామను రైతన్నలు పెద్ద ఎత్తున అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల చెరకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని చెరకు గానుగ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కెన్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ రావు, ఏవిపి వై. కోటయ్య, డీజీఎం కేన్ అప్పారావు, ఏజీఎం హెచ్ఆర్ నరేష్, విభాగాధిపతులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో పాల్గొని కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.

# ఓ కొలిక్కిరాని పంచాయతీలు

### ప్రధాన పార్టీల మధ్య కుదరని సయోధ్య.. సమితి సింగారం పంచాయతీపై పట్టువీడని పార్టీలు




**మణుగూరు, మహా:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల సాధారణ తొలి విడత ఎన్నికల వేళ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రాజకీయ వేడి చల్లబడేలా కనిపించడం లేదు. మణుగూరు మండలంలో నామినేషన్ల స్వీకరణ, పరిశీలన ప్రక్రియ పూర్తి కాగా మొత్తం 14 పంచాయతీలకు గాను 65 మంది సర్పంచ్ అభ్యర్థులు రింగ్‌లో నిలిచారు. ముఖ్యంగా మేజర్ పంచాయతీ సమితి సింగారంలో ఏడుగురు అభ్యర్థులు పోటీలో కొనసాగుతుండటంతో అక్కడి పోరు రసవత్తరంగా మారింది. డిసెంబర్ 3న ఉపసంహరణతో తుది జాబితా వెలువడనుండగా స్థానిక పార్టీల మధ్య కొనసాగుతున్న పొత్తు చర్చలు ఇంకా ఓ కొలిక్కి చేరకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ముఖ్యంగా సమితి సింగారం పంచాయతీ అంశమే అన్ని పార్టీల మధ్య విభేదాలకు కేంద్రబిందువైంది. ఈ పంచాయతీ పరిధిలోనే ఎమ్మెల్యే నివాసం ఉండటంతో కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థినే బరిలో నిలపాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సైతం ఇదే అజెండాతో ముందుకు సాగుతుండటంతో టిడిపి వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గత రెండు సార్లు సిట్టింగ్ సర్పంచ్‌గా ఉన్న తమ అభ్యర్థికి మళ్లీ అవకాశం రావాలని టిడిపి పట్టుపడుతోంది. అయితే అధికారంలో కాంగ్రెస్ ఉండటం, స్థానికంగా ఎమ్మెల్యే ప్రభావం ఉండటంతో కాంగ్రెస్ శ్రేణులు తమ అభ్యర్థికే టికెట్ కల్పించాలన్న పట్టుదల నుంచి వెనక్కి తగ్గడంలేదు. ఇది ఇలా ఉండగా వామపక్షాలు తమ డిమాండ్లను స్పష్టంగా ముందుకు తెచ్చాయి. సిపిఐ పార్టీ సాంబాయిగూడెం, రామానుజవరం పంచాయతీలను తమకు కేటాయించాలని కోరినట్లు సమాచారం. మరోవైపు కమ్యూనిస్టు పార్టీలు ఎక్కువ పంచాయతీల్లో వార్డుల కేటాయింపే సరిపోతుందని సంకేతాలు ఇస్తుండటంతో ప్రధాన పార్టీలకు తలనొప్పి పెరిగింది. ఇక టిఆర్ఎస్ మాత్రం కమ్యూనిస్టులు సహా ప్రధాన పార్టీలంతా కలిసి పోటీలో ఉండే అవకాశాలను పరిశీలిస్తోందని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. పొత్తుల కోసం కాంగ్రెస్ నాయకులు అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పోదేం వీరయ్య, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్‌తో పాటు టిడిపి నేతలు వట్టం నారాయణ దొర ఇతర నేతలతో కమ్యూనిస్టు నాయకులు వరుసగా సమావేశాలు నిర్వహిస్తు న్నారు. అయితే చర్చలు కొనసాగుతున్నా ఒక్క పంచాయతీ కూడా పార్టీల మధ్య ఖరారు కాలేదని స్థానిక నాయకులు చెబుతున్నారు. సమితి సింగారం విషయంలో ఎవ్వరూ రాజీ పడకపోవడంతో మణుగూరులో పొత్తుల ప్రక్రియ ఇంతవరకు గందరగోళంగా మారింది. డిసెంబర్ 3న జరిగే ఉపసంహరణతో అయినా ఈ రాజకీయ చర్చలకు ముగింపు పలుకుతుందా..? లేక పార్టీలు పోటీకే సై ఉంటాయా అనేది చూడాల్సి ఉంది.

# ఏపీ టూ తెలంగాణ వయా కట్టుకాచారం

## భారీగా ధాన్యం అక్రమంగా తరలింపు.. బోనస్ కోసం ఏపీ నుంచి తెలంగాణ



**నేలకొండపల్లి, మహా:** తెలంగాణ సరిహద్దు గ్రామం, ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని కట్టుకాచారం గ్రామంలో సోమవారం ఏపీ నుంచి సూర్యాపేట జిల్లా కు వస్తున్న 8 ధాన్యం లారీలను స్థానికులు అడ్డుకున్నారు. లారీ డ్రైవర్లు ను నిలదీయగా...వారి వద్ద నకిలీ ట్రక్ షీట్స్ తో తెలంగాణ ప్రభుత్వం క్వింటా కు రూ.500 బోనస్ ను నొక్కేందుకు అక్రమానికి తెర లేపారు. ఏపీ నుంచి ప్రతీ సీజన్ లో వందల లారీల ధాన్యం ను తెలంగాణ కు తరలిస్తున్నారు. ఏపీ లోని బడా వ్యాపారులు ఆంధ్రప్రదేశ్ లో తక్కువ ధరకు ధాన్యం ను కొనుగోలు చేసి తెలంగాణ లోని మద్దతు ధర తో పాటు, బోనస్ ను కూడ కొల్లగొడుతున్నారు. అక్రమార్కులకు అధికార యంత్రాంగం సహకరిస్తుందనే విమర్శలు వినవస్తున్నాయి. స్థానిక అధికారుల ప్రమేయం లేకుండా ఏపీ నుంచి ధాన్యం ను విక్రయించటం సాధ్యమా అని ప్రశ్నిస్తున్నారు. వందలాది లారీలను ఏపీ నుంచి తెలంగాణ కు వస్తుంటే జిల్లా అధికార యంత్రాంగం కు తెలిసినప్పటికీ పట్టించుకోవటం లేదు. గతంలో నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం వద్ద దాదాపు 30 లారీలను స్థానికులు నిలిపివేశారు. కానీ అధికారులు పట్టుకుని వదిలేశారు. ఇదే అదునుగా భావించి ఈ ఏడాది కూడ ధాన్యం ను తరలిస్తున్నారు. దీని వలన కోట్ల రూపాయలు బోనస్ ను ఏపీ కి చెందిన బడా వ్యాపారులు దోచుకుంటున్నారు. ఏపీ కి చెందిన లారీలు ప్రతీ రోజు అక్రమంగా సరిహద్దు దాటుతున్నాయి. స్థానికులు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవటం లేదని...పైగా వారితో బేరసారాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. సోమవారం 8 లారీలు సూర్యాపేట వెళ్తున్న విషయం ను తెలుసుకుని గ్రామస్తులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ విజయ్బాబు ఘటనా స్థలం కు చేరుకుని వివరాలు సేకరించారు. పంచనామా నిర్వహించి ధాన్యం లారీలను స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. కాగా ఏపీ నుంచి ఇంత పెద్ద ఎత్తున జిల్లాలోకి ప్రవేశిస్తుంటే.. అధికార యంత్రాంగం పట్టించుకోకపోవటం పై పలు విమర్శలు వినవస్తున్నాయి. ముదిగొండ మండలం లోని వల్లభి లో చెకోపోస్టు ఉండటం తో నేలకొండపల్లి మండలం లోని కట్టుకాచారం మీదుగా సూర్యాపేట కు వెళ్లేందుకు 'అక్రమారులు మార్గం ను ఎంచుకున్నారు. నేలకొండపల్లి మండలంలోని మండలం లోని కట్టుకాచారం మీదుగా సూర్యాపేట కు వెళ్లేందుకు అక్రమారులు మార్గం ను ఎంచుకున్నారు. నేలకొండపల్లి మండలంలోని రాష్ట్ర సరిహద్దు లో నిఘా లేకపోవటంతో ఏపీ అక్రమార్కులకు రాజమార్గం గా మారింది. దీనికి తోడు గ్రామస్తులు సమాచారం ఇచ్చిన నిమ్మకునీరెత్తినట్లు గా వ్యవహరిస్తున్నారని అధికారుల తీరు పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడ పట్టించామని..కానీ అధికారులు హడావుడి చేసి... చేతులు దులుపుకుంటున్నారు..మరుసటి రోజే అక్రమం దర్జాగా చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. ఇప్పటికైనా ఏపీ నుంచి అక్రమ ధాన్యం ను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు.

# సమన్వయంతో పనిచేయండి

## డీసీసీ అధ్యక్షుడికి మంత్రి పొంగులేటి పిలుపు



**ఖమ్మం, మహా:** జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా నూతి సత్యనారాయణ గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం సంజీవ్ రెడ్డి భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి నూతన అధ్యక్షుడికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలందరికీ భరోసా ఇస్తూ... వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఇదే విధంగా ఖమ్మం జిల్లాలో నూతన అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీకి అట్టిపెట్టుకుని ఉన్న నాయకులు, కార్యకర్తలందరికీ సమ ప్రాధాన్యత ఇచ్చి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## బీఆర్ఎస్ పార్టీ తల్లాడ పంచాయతీ అభ్యర్థిగా పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) ఖరారు



**తల్లాడ, మహా:** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తల్లాడ పట్టణానికి చెందిన బిసి కేటగిరీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి) ఖరారయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ అధిష్టానం అధికారికంగా ఆయన పేరును ఎంపిక చేసింది. గత కొన్నాళ్ల నుండి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన ఆయనను తల్లాడ పంచాయతీ జనరల్ అయినప్పటికీ బీసీ అభ్యర్థికి టికెట్ ను ప్రకటించారు. బీసీలకు న్యాయం చేయడంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఆయనను అధికారికంగా ఎంపిక చేసింది. ఈ మేరకు ఆయన ఈనెల 3తేదీన నామినేషన్ దాఖలు చేసేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. జనరల్ అయినప్పటికీ బీసీకి చెందిన వ్యక్తికి టిక్కెట్ ఇవ్వటం పట్ల బీసీ వర్గాల్లో ఆనందం వ్యక్తం అవుతుంది.

# పత్తి కొనుగోళ్ల ప్రతిష్టంభనకు చెక్





**ఖమ్మం, మహా:** తెలంగాణ రాష్ట్రంలోని పత్తి రైతులకు ఎట్టకేలకు ఊరట లభించింది. గత కొంతకాలంగా భారత పత్తి సంస్థ మరియు రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లుల యజమానుల మధ్య నెలకొన్న తీవ్ర వివాదం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన పత్తి కొనుగోళ్లు తాజాగా మళ్లీ పూర్తిస్థాయిలో ప్రారంభమయ్యాయి. సీసీఐ విధించిన కొన్ని కఠినమైన నిబంధనలను జిన్నింగ్ మిల్లర్లు తీవ్రంగా వ్యతిరేకించడంతో ఏర్పడిన ఈ ప్రతిష్టంభన, రైతుల పాలిట శాపంగా మారింది. ఈ క్లిష్ట సమయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రంగంలోకి దిగి, కేంద్ర మంత్రులు, సీసీఐ ఉన్నతాధికారులతో చర్చలు జరపడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారాన్ని కనుగొన్నారు. ఆయన చొరవతోనే పత్తి మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చితికి తెరపడింది. పత్తి కొనుగోళ్ల ప్రక్రియలో సీసీఐ విధించిన కొన్ని కఠినమైన నిబంధనలు రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లుల యజమానులకు ఆమోదయోగ్యం కాలేదు. దీంతో మిల్లుల యజమానులు ఏకమై, సీసీఐ ద్వారా జరిగే పత్తి కొనుగోళ్లను బహిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా నోటిఫై చేయబడిన కేంద్రాలలో కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోవడంతో, పంట చేతికొచ్చినా అమ్ముకోవడానికి వీలులేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ వ్యవహారం రాష్ట్ర వ్యవసాయ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపింది. రైతులు ఎదుర్కొంటున్న ఈ సంక్షోభాన్ని గుర్తించిన వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తక్షణమే ఈ సమస్యను తన భుజాలపై వేసుకున్నారు. ఆయన సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో పలుమార్లు సుదీర్ఘ చర్చలు జరిపారు. అనంతరం, సమస్య తీవ్రతను కేంద్ర మంత్రులు మరియు సీసీఐ ఛైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి చేసిన పట్టుదల గల ప్రయత్నాల ఫలితంగా, సీసీఐ అధికారులు వివాదాస్పదమైన తమ నిబంధనల్లో కీలక మార్పులు చేయడానికి అంగీకరించారు. ఇది జిన్నింగ్ మిల్లుల యజమానులకు ఊరటనిచ్చింది. మంత్రి తుమ్మల ప్రకటనతో, తెలంగాణ రాష్ట్రంలో నోటిఫై చేయబడిన మొత్తం 330 జిన్నింగ్ మిల్లులు మళ్లీ పత్తి కొనుగోళ్లను ప్రారంభించడానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే సీసీఐ ద్వారా 3.66 లక్షల టన్నుల పత్తిని సేకరించడం జరిగింది. అయితే, రైతుల వద్ద ఇంకా మిగిలి ఉన్న మొత్తం పత్తిని ఎలాంటి ఆటంకాలు లేకుండా, పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేందుకు సీసీఐ , జిన్నింగ్ మిల్లులు ఇకపై సమన్వయంతో పనిచేస్తాయని మంత్రి హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం ద్వారా పత్తి రైతులు తమ పంటకు సరైన ధర పొందే అవకాశం ఏర్పడింది. తుమ్మల తీసుకున్న సకాలంలో సమర్థవంతమైన చర్యల కారణంగా, తెలంగాణ పత్తి మార్కెట్‌లో నెలకొన్న ప్రతిష్టంభన తొలగి, రైతులకు న్యాయం జరిగింది. ఈ మొత్తం వ్యవహారంలో మంత్రి వ్యవహరించిన తీరు, రాష్ట్ర రైతాంగానికి ఆయన అందించిన భరోసాను స్పష్టం చేస్తోంది.



# తెలంగాణ విద్యా కిరీటంలో మరో మణిహారం

**కొత్తగూడెం, మహా:** తెలంగాణ రాష్ట్రం, దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ఉన్నత విద్యారంగంలో ఒక సువర్ణాధ్యాయాన్ని లిఖిస్తోంది. భారతీయ భూవిజ్ఞాన శాస్త్ర అధ్యయనాల భవితవ్యాన్ని మార్చనున్న మొట్టమొదటి పూర్తిస్థాయి భూవిజ్ఞాన శాస్త్ర విశ్వవిద్యాలయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రారంభం కాబోతున్నది. నిన్నటి తరం ఆర్థిక సంస్కరణల పితామహుడు, డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు మీద నెలకొల్పబడిన ఈ అత్యంత ప్రతిష్టాత్మక సంస్థ, నేడు మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా దేశానికి అంకితం కానుంది. ఈ ఘట్టం కేవలం ఒక భవనం ప్రారంభం కాదు ఇది భారతదేశానికి విజ్ఞాన శిఖరాన్ని అందించే ప్రయాణానికి శుభారంభం. ఖనిజ సంపదకు, ముఖ్యంగా బొగ్గు గనులకు కేంద్రమైన కొత్తగూడెం ప్రాంతాన్ని ఈ వర్సిటీకి వేదికగా ఎంచుకోవడం వెనుక చారిత్రక అవసరం, వ్యూహాత్మక ఆలోచన దాగి ఉంది. బొగ్గు తవ్వకం, ఖనిజాల అన్వేషణ, మైనింగ్ ఇంజినీరింగ్ వంటి కీలక రంగాలకు సంబంధించిన నిపుణులను అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దడానికి కోల్ మైన్స్ పరిధిలో ఉన్న ప్రాంతమే అత్యంత అనుకూలమైన పరిశోధనా క్షేత్రంగా పరిగణించబడుతోంది. పాత మైనింగ్ ఇంజినీరింగ్ కాలేజీని భూ విజ్ఞాన శాస్త్రంలో పూర్తిస్థాయి నాలెడ్జ్ హబ్‌గా మార్చడం, తెలంగాణ ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం. ?ఈ విశ్వవిద్యాలయం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏజెన్సీ విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను స్థానికంగా అందుబాటులోకి తీసుకురావడం ద్వారా, సామాజిక, విద్యా అంతరాలను తగ్గించే ప్రయత్నంలో ఒక విప్లవాత్మక అడుగు వేసింది.

## భవిష్యత్తు సవాళ్లకు శిక్షణ: కోర్సులలో సమగ్రత

డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ అందించే కోర్సులు ప్రస్తుత మరియు భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలుగా రూపొందించబడ్డాయి. జియాలజీ (భూగర్భ శాస్త్రం), జియోఫిజిక్స్ (భౌతిక భూగోళ శాస్త్రం), జియోకెమిస్ట్రీ (భూ రసాయన శాస్త్రం) తో పాటు, అత్యంత కీలకంగా మారిన ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ (పర్యావరణ శాస్త్రాలు) వంటి ప్రత్యేక విభాగాలలో లోతైన జ్ఞానం, అంతర్జాతీయ ప్రమాణాల నైపుణ్యం విద్యార్థులకు లభిస్తుంది. ఈ కోర్సులు పూర్తి చేసిన నిపుణులకు మైనింగ్, పెట్రోలియం అన్వేషణ, సుస్థిర నీటి వనరుల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, భూకంప అధ్యయనం వంటి దేశీయంగానే కాక, అంతర్జాతీయంగానూ అత్యంత డిమాండ్ ఉన్న రంగాలలో అపారమైన ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.

## పరిశోధనలో అగ్రగామి: విధాన నిర్ణయానికి అండగా

ఈ యూనివర్సిటీ కేవలం డిగ్రీలను అందించే కేంద్రం కాదుబీ ఇది భూ విజ్ఞాన రంగంలో ప్రామాణిక పరిశోధనలకు కేంద్రబిందువుగా మారనుంది. భూకంపాలు, వరదలు, సునామీలు వంటి విపత్తు నిర్వహణ, నూతన ఖనిజాల అన్వేషణ, భూగర్భ జలాల లభ్యత మరియు వినియోగం వంటి ప్రాంతీయ, జాతీయ ప్రాముఖ్యత కలిగిన సమస్యలపై ఇక్కడ పరిశోధనలు జరుపబడతాయి. ఈ పరిశోధనల ఫలితాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వనరుల నిర్వహణలో, విపత్తు నిర్వహణలో, సమర్థవంతమైన విధాన నిర్ణయం తీసుకోవడంలో శాస్త్రీయ ఆధారాలను అందిస్తాయి. తద్వారా ఈ వర్సిటీ తెలంగాణ వృద్ధికి ఒక మూలస్తంభంగా నిలవడమే కాక, భారతదేశ సమ్మిళిత అభివృద్ధికి ఒక మేధోపరమైన శక్తిగా రూపాంతరం చెందుతుంది.

## చారిత్రక ప్రారంభానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

నూతనంగా నెలకొల్పిన ఈ యూనివర్సిటీ ప్రారంభోత్సవ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను దృష్టిలో ఉంచుకుని, మంత్రులు, జిల్లా కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ ఆధ్వర్యంలో అధికారులు గత వారం రోజులుగా ప్రతి అణువునూ పరిశీలిస్తూ ఏర్పాట్లు పర్యవేక్షించారు. మున్సిపల్, పంచాయతీ, ఆర్ అండ్ బీ, నీటి పారుదల, విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో అంతర్గత రోడ్లు, శిలాఫలకం ఏర్పాటు, పారిశుధ్య పనులు, వేదిక సన్నద్ధత వంటి అంశాలు వేగంగా పూర్తయ్యాయి. ఎస్పీ రోహిత్ రాజు పర్యవేక్షణలో బహిరంగ సభ భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. రేపు కొత్తగూడెం వేదికగా ప్రారంభం కానున్న ఈ విశ్వవిద్యాలయం, రాష్ట్ర ఉన్నత విద్య చరిత్రలో ఒక ఉజ్వలమైన, చారిత్రక ఘట్టాన్ని లిఖించనుంది.





# బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి ప్రేమ లేదు

**ఖమ్మం, మహా:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ప్రేమ దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీకి లేదని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సాయంత్రం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నూతి సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల గణన చేపడతామని తమ నాయకులు రాహుల్ గాంధీ ప్రకటించిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సర్వే నిర్వహించి, అసెంబ్లీలో బిల్లు పెట్టి ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్‌కు పంపామన్నారు. బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద ఆగిపోయిందని, దీనిని ఆమోదింపజేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీ వెళ్లి ధర్నా చేసి ప్రధానమంత్రిని కలిసే ప్రయత్నం చేశామని వివరించారు. పార్లమెంటు సమావేశాల్లో సైతం బీసీ రిజర్వేషన్ అంశాన్ని లేవనెత్తాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీలందరికీ సూచించారని తెలిపారు. ఏం చేయకుండానే అన్నీ చేశామని మాటలు చెప్పే బీఆర్ఎస్ నాయకులకు, కాంగ్రెస్ పార్టీకి నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం సంక్షేమ పథకాల కోసమే ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం 1.10 లక్షల కోట్లు ఖర్చు చేసిందని డిప్యూటీ సీఎం ప్రకటించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదని, కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున ఖర్చు చేసి ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి సంవత్సరంలోనే రాష్ట్రవ్యాప్తంగా 22 వేల కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాపై రూ. 13,500 కోట్ల భారం పడుతున్నా, పేదల కోసం వెనకడుగు వేసేది లేదన్నారు. ఇందిరా క్రాంతి పథకం కింద మహిళలకు సంవత్సరానికి రూ. 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తామని చెబితే అసాధ్యమని హేళన చేసినవారు, మొదటి సంవత్సరంలోనే రూ. 26 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసి తాము అసాధ్యాన్ని సుసాధ్యం చేశామని తెలిపారు. ఆర్థిక భారం ఉన్నప్పటికీ కోటి మంది మహిళలకు ఇంటింటికి బొట్టు పెట్టి సారె చీర పంపిణీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదని కొనియాడారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, 51 లక్షల కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తు సరఫరా, రైతు భరోసా కింద సంవత్సరానికి రూ. 12,000 ఆర్థిక సహాయం, రూ. 2 లక్షల వరకు రుణమాఫీ కింద రూ. 21 వేల కోట్లు మాఫీ చేసినట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్తు అందిస్తూ, ఈ భారం రూ. 12,500 కోట్లను ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు దేశంలో ఎక్కడా లేని పూర్తిస్థాయి ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయాన్ని మంగళవారం కొత్తగూడెంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ యూనివర్సిటీని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరిట నెలకొల్పడం జరిగిందని వివరించారు. భవిష్యత్తులో తెలంగాణ ప్రపంచంతో పోటీపడేలా రూపొందించిన 2047 తెలంగాణ రైసింగ్ డాక్యుమెంట్ను ఈ నెల 9న ఆవిష్కరిస్తున్నామని తెలిపారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ఈ భవిష్యత్తు ప్రణాళిక ఉపయోగపడుతుందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో... గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తున్నామని, రీ డిజైన్ పేరుతో ఆగిపోయిన రాజీవ్ ఇందిరా సాగర్ ప్రాజెక్టులకు రూ. 100 కోట్లు కేటాయించి రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా వైరా ఎన్ఎస్పీ కాలువకు గోదావరి నీళ్లు పారిస్తున్నామని తెలిపారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టమని, ఏదో ఒక స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో రాజకీయాలు పక్కన పెట్టి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి, ప్రతి గ్రామాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకుందామని ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. సందర్భంగా బాధ్యతలు చేపట్టిన నూతి సత్యనారాయణ బలహీన వర్గాలకు చెందిన వ్యక్తి కావడమే కాక, వారి కుటుంబం స్వతంత్ర సమరయోధుల కుటుంబమని డిప్యూటీ సీఎం కొనియాడారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో అన్ని వసతులతో కూడిన ఆధునిక కాంగ్రెస్ కార్యాలయం నిర్మాణానికి తెలంగాణ క్యాబినెట్ ఎకరం స్థలం కేటాయించిందని, మాజీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ఇప్పటికే చెక్కు రూపంలో డబ్బులు చెల్లించారని తెలిపారు. త్వరలో నిర్మాణ కమిటీని ప్రకటించి నాయకులందరినీ భాగస్వాములుగా చేస్తామని డిప్యూటీ సీఎం వివరించారు.

# సీఎం దృష్టికి జర్నలిస్టుల ఇండ్ల సమస్య

**కొత్తగూడెం, మహా:** డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో ఆయనను స్వయంగా కలిసి కొత్తగూడెం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు విషయాన్ని దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. సోమవారం కొత్తగూడెం జిల్లాలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఎమ్మెల్యే సాంబశివరావుని కలిసి ఇళ్ల స్థలాల విషయంపై వినతి పత్రం ఇచ్చిన సందర్భంలో ఆయనపై విధంగా స్పందించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో పూర్తి సహకారాన్ని అందిస్తానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

